# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 13-05-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-05-13 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-05-14 | 2022-05-15 | 2022-05-16 | 2022-05-17 | 2022-05-18 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 8.0 | 30.0 | 10.0 | 8.0 | 8.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 31.8 | 33.7 | 34.4 | 35.3 | 36.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.4 | 25.2 | 25.4 | 25.6 | 25.7 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 76 | 73 | 72 | 70 | 67 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 61 | 52 | 45 | 40 | 38 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 4.0 | 4.0 | 5.0 | 4.0 | 4.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 270 | 280 | 280 | 290 | 290 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 8 | 8 | 5 | 6 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. పండు ఈగ నివారణగా ఫిరమోన్ ఎరలను (లేక) ఐ.ఐ.హెచ్.ఆర్. ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున రైతులు కళ్లాలపై ఉన్న ధాన్యాన్ని భద్రపరచి లోతు దుక్కులు చేసుకోవాలి

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరిలో కాండం కుళ్ళు ఆశించే అవకాశం వుంది. నివారణకు టిల్ట్ @ 1 మి.లీ./ లీ. (లేక) టెబుకొనజోల్ @ 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| చెరుకుగడ | • ప్రస్తుతం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనువుగా వుంది. నివారణగా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. మొవ్వు చనిపోయిన మొక్కలనుండి మొవ్వును పీకి తగులబెట్టాలి. లార్వాల నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మీ.లీ. / లీ. నీటికి చొప్పున కలిపి పంటపై నాటిన 4, 6 మరియు 9 వారాలలో మొవ్వంతా బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. పురుగు ఉధృతిని గమనించడానికి ప్రతి 300 చ.మీ.కు ఒకటి చొ.న. దీపపు ఎరలను అమర్చుకొని పురుగు ఉధృతిని బట్టి స్పైనోసాడ్ 0.25 మి.లీ./లీ. (లేక) ఫ్లూబెండమైడ్ 0.2 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:

| ఇతరులు (మట్టి/ భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
|---|---|
| రైన్ వాటర్ హార్వెస్టింగ్ | • ప్రస్తుతం అక్కడక్కడ వేసవి వర్షం కురిసే అవకాశం ఉన్నందున రైతులు నేలను మెత్తగా దుక్కి చేసి చదును చేయాలి. దీని వలన నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది అంతేకాక పురుగుల గుడ్లు, ప్యూపాలు మరియు ఇతర శిలీంధ్ర బీజాలు ఎండకు బయటపడి నశించిపోతాయి. |